మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జూలై, 2026 సంపుటి 16 , సంచిక 2

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.




ENQUIRE NOW:

RERA APPROVED | sales.hyd@sattvagroup.in

CREDAI HYDERABAD | A CRISIL 'AA' stable rated company founding member IGBC

An ICRA 'AA' stable rated company ISO 9001, 14001 & 18001 certified

Corporate Office: Sattva Group, Sattva Windsor, No. 3, Ulsoor Road, Bengaluru - 560 042, Karnataka, India. | Toll-Free Number 1800 121 33 44

Bengaluru | Hyderabad | Mumbai | Pune | Kolkata | Chennai | Goa | Coimbatore

Disclaimer: The creative is purely conceptual in nature and is by no means a legal offering. The promoters reserve the right to change, delete or add any features, specifications mentioned herein. Terms and conditions apply.

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's






మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
జూలై, 2026 సంపుటి 16 , సంచిక 2
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc







ఛార్లెట్ నగరంలో... జూలై 17 నుంచి 19 వరకు టిటిఎ మహాసభలు 8వ పేజీలో...




ఆటా 19వ మహాసభలు జూలై 31 - 2 ఆగస్టు పలు కార్యక్రమాలు...ప్రముఖుల రాక 10వ పేజీలో...



ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దక్షిణ కొరియా పర్యటన విజయవంతం 14 వ పేజీలో...



భారత్-ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు 4 వ పేజీలో...


# భారత్-ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇండోనేషియా పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో భేటీ అయ్యారు. జకార్తాలోని అధ్యక్ష భవనం 'ఇస్తానా మెర్డెకా' వద్ద ప్రధానికి సైనిక వందనంతో ఘన సాంప్రదాయ స్వాగతం లభించింది. ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఈ పర్యటన ఒక కీలక అడుగు అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ పర్యటన పరస్పర నమ్మకాన్ని, స్నేహాన్ని మరింత పటిష్ఠం చేస్తుందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ప్రధాని మోదీ మూడు దేశాల అధికారిక పర్యటన చేపట్టారు. దీనిలో భాగంగా ఇండోనేషియా చేరుకున్న భారత ప్రధాని మోదీకి సైనిక, సంప్రదాయ స్వాగతం లభించింది. 2018లో ఉభయ దేశాల మధ్య సంబంధాలను 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం'గా మార్చిన తర్వాత ప్రధాని మోదీ ఇండోనేషియాలో పర్యటించడం ఇదే తొలిసారి. భారత ప్రధాని విమానం ఇండోనేషియా గగనతలంలోకి ప్రవేశించగానే అక్కడి వాయుసేన యుద్ధ విమానాలు ఆయనకు రక్షణగా ఎస్కార్ట్ ఇచ్చాయి. అనంతరం విమానాశ్రయంలో అధ్యక్షుడు ప్రబోవో స్వయంగా ఆయనకు స్వాగతం పలికారు. రక్షణ, సముద్ర తీర భద్రతతో పాటు ఇండోనేషియా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలు వంటి కీలక అంశాలు ఇరు దేశాల చర్చల ఎజెండాలో ఉన్నాయి. 'మహాసాగర్'విధానం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, స్థిరత్వాన్ని పెంపొందించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని మోదీ పేర్కొన్నారు.

**ప్రంబనన్ ఆలయ సముదాయంలో...**

జావా ద్వీపంలో ఉన్న ప్రంబనన్ ఆలయ సముదాయం ఇండోనేషియాలోనే అతిపెద్ద హిందూ దేవాలయం. ఆగ్నేయాసియాలో కంబోడియాలోని అంగ్ కోర్ వాట్ తర్వాత ఇది రెండో స్థానంలో ఉంది. 9వ శతాబ్దంలో హిందూ మాతారామ్ రాజవంశానికి చెందిన రాజు రాకై పికాతన్ దీని నిర్మాణాన్ని ప్రారంభించగా, ఆయన వారసుడు లోకపాల పూర్తి చేశారు. ఇక్కడి శివ, విష్ణు, బ్రహ్మ ఆలయాలలో 47 మీటర్ల ఎత్తున్న ప్రధాన శివాలయం అత్యంత విశిష్టమైనది. ఈ ఆలయ గోడలపై చెక్కిన రామాయణ గాథ శిల్పాలు భారత్-ఇండోనేషియాల ప్రాచీన నాగరికత బంధానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.జోగ్‌జకర్తా (ఇండోనేషియా): ఇండోనేషియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం నాడిక్కడ దాదాపు వెయ్యి ఏళ్ల నాటి చారిత్రక ప్రంబనన్ హిందూ దేవాలయాల సముదాయానికి సంబంధించిన అద్భుతమైన వైమానిక దృశ్యాలను (ఏరియల్ వ్యూ) షేర్ చేశారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో కలిసి హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్నప్పుడు ఈ యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాన్ని చూసి, 'అద్భుతమైన ప్రంబనన్ ఆలయం!' అంటూ ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. భారతదేశ ఆర్థిక, సాంస్కృతిక సహాయంతో ఈ ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న పరిరక్షణ, పునరుద్ధరణ ప్రాజెక్టు అధికారిక ప్రారంభోత్సవానికి ముందు ఈ వైమానిక ప్రయాణం సాగింది. భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో భాగంగా ఇరు దేశాల సాంస్కృతిక దౌత్యంలో ఇదొక కీలక మైలురాయిగా నిలిచింది. మంగళవారం ప్రధాని మోదీ, అధ్యక్షుడు ప్రబోవోల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను పరస్పరం మార్చుకున్నారు.



ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మెల్‌బోర్న్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరువురు నాయకులు భారత్-ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన ప్రగతిని సమీక్షించి, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను మరింత పెంపొందించడానికి సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (CECA) తుది ప్రయత్నాలను ముమ్మరం చేయడానికి అంగీకరించారు.



# మోదీ సెషెల్స్ పర్యటన విజయవంతం...ఒప్పందాలు, సత్కారాలు

ద్వీప దేశమైన సెషెల్స్ సముద్ర భద్రతా సామర్థ్యాలను బలోపేతం చేయడానికి భారత్ సహకరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆయన ఇటీవల సెషెల్స్ దేశంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మేడ్ ఇన్ ఇండియా'నిఫూ నౌకను సీషెల్స్ కోస్ట్‌గార్డుకు లాంఛనంగా అందజేశారు. రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో భారత్--సెషెల్స్ మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని మోదీ పేర్కొన్నారు. భారత్‌లో తయారైన నిఫా నౌకను సెషెల్స్‌కు అందజేయడం ఇరుదేశాల మధ్య సంబంధాల్లోమరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోందని 'ఎక్స్'లో పోస్టుచేశారు. అలాగే ఆరు అంబులెన్స్‌లు, పది యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను కూడా సెషెల్స్‌కు అందజేశారు. అంతకుముందు భారత్ నుంచి సెషెల్స్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మోదీకి దేశాధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఘన స్వాగతం పలికారు. మోదీకి సైనికులు గౌరవ వందనం సమర్పించారు. కళాకారులు నాట్య ప్రదర్శనలతో మోదీని స్వాగతించారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత ప్రధాని మోదీ సెషెల్స్‌ను సందర్శించటం విశేషం. సెషెల్స్ స్వాతంత్ర్యానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రధాని మోదీ చివరిసారిగా 2015లో సెషెల్స్‌ను సందర్శించారు. ఈసారి జరిగే వేడుకల్లో భారత రక్షణ దళాల బృందంతో పాటు భారత నౌకాదళానికి చెందిన రెండు యుద్ధ నౌకలు కూడా పాల్గొన్నాయి.మోదీ కోసం సెషెల్స్‌లోని భారతీ-యులు తరలివచ్చారు. వారితో మోదీ కొద్దిసేపు ముచ్చటించారు.




భారతదేశం పట్ల వారికున్న ప్రగాఢమైన అభిమానం, సెషెల్స్ పురోగతికి వారు అందిస్తున్న నిరంతర సహకారం నిజంగా ప్రశంసనీయమని పేర్కొ న్నారు.

# కెనడా-తెలంగాణ సంబంధాల బలోపేతం

రాష్ట్రంలో సౌర విద్యుదుత్పాదక, హరిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కెనడా సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కోరారు. భారత్‌లో కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెనడా-తెలంగాణ మధ్య వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణల విషయంలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే అంశంపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రేవంత్ చెప్పారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. కెనడాలోని విశ్వవిద్యాలయాలూ హైదరాబాద్‌లో మల్టీ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు పరిశీలించాలని కోరారు. పెట్టుబడులు, వ్యాపార భాగస్వాములకు తెలంగాణ మంచి వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రతినిధి బృందం కెనడాకు రావాలని కూటర్ ఆహ్వానించారు. డిసెంబర్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో సదస్సుకు కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై రేవంత్, కూటర్ చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కెనడా అన్నివిధాలుగా సహకరిస్తుందని కూటర్ హామీ ఇచ్చారు. తెలంగాణ--కెనడా మధ్య పారిశ్రామిక, ఆర్థిక సంబంధాలు బలపడుతున్నాయని, ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయించడం, సీఐబీసీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించడం వంటి పరిణామాలు రాష్ట్రంపై కెనడా కంపెనీల నమ్మకానికి నిదర్శనమని కూటర్ అన్నారు. సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థ హైదరాబాద్‌కు చెందిన కంట్రోల్‌ఎస్(సీటీఆర్‌ఎల్‌ఎస్) డేటా సెంటర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. తెలంగాణ కెనడా మధ్య సంబంధాలు రానున్నరోజుల్లో మరింత బలపడుతాయని అన్నారు.



# వ్యవసాయం దండగ కాదు.. పండుగ చేయడమే లక్ష్యం.. రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




రాష్ట్రంలోని రైతుల కళ్లల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆశీర్వాద సభా వేదికగా అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి చెప్పారు.

గడిచిన 9 రోజుల్లో రూ. 9,000 కోట్ల మేరకు 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా చెల్లించిన సందర్భంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించారు.

సభా వేదికగా రైతు భరోసా చివరి విడతగా 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1009.15 కోట్ల నిధులను విడుదల చేయడంతో పాటు రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. రైతులకు వ్యవసాయం పండుగ చేయాలని, రైతులు రాజును చేయాలన్న ఆలోచనతోనే గడిచిన 30 నెలల్లో 1 లక్ష 70 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చు చేశామని చెప్పారు.

రైతు భరోసా కింద గత ఏడాది జూన్‌లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. 30 నెలల్లో రైతు భరోసా కింద 36,135 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పారని, రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే మా ఆశయమని అన్నారు.

రైతు భరోసా, రుణ మాఫీ, బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, నష్టపరిహారం.. ఇలా రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన 30 నెలల్లో 1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. సగటున ప్రతి నెలా రూ. 5,500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందన్నారు.

గత ప్రభుత్వ పథకాలతో పాటు అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు జారీ, సన్నబియ్యం పంపిణీ, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు అందించడం, బ్యాంకుల లింకేజీతో 60 వేల కోట్ల మేరకు రుణాలు అందించడం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు పండుగ సారెగా ఇందిరమ్మ చీరలు అందించడంతో పాటు ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 67,717 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి అనేక అంశాలను వివరించారు.

వచ్చే శాసనసభ ఎన్నికల 2029 మే, జూన్ లో జరుగుతాయని అంచనా వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు, శాసనసభ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:16 July : 2026 Issue:2

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


## మోదీకి సీషెల్స్(తూర్పు ఆఫ్రికా) అత్యున్నత పురస్కారం



ప్రధాని మోదీకి గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్ గౌరవ బిరుదును సీషెల్స్ అందించింది. పర్యావరణ పరిరక్షణలో, చిన్న ద్వీప దేశాల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడంలో చూపుతున్న నిబద్ధతకు గాను దీన్ని ప్రదానం చేసింది. విదేశాల నుంచి మోదీకి లభించిన అంతర్జాతీయ గౌరవాల్లో ఇది 34వది. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని ఈ బిరుదును మోదీకి ప్రదానం చేశారు. తనకు ఈ గౌరవాన్ని ఇచ్చినందుకు సీషెల్స్‌కు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వాతావరణ మార్పుల సవాళ్లపై పోరాడుతున్న దేశాలకు పురస్కారాన్ని అంకితం చేశారు. మన గ్రహాన్ని పచ్చనిదిగా, సుస్థిరమైనదిగా మార్చడానికి అవసరమైన ఏ చర్యలనైనా చేపట్టడానికి భారత్ సిద్ధంగా ఉందని మోదీ అన్నారు.



## బ్రిటన్ ప్రధాని స్టార్మర్ రాజీనామా

బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తన పదవికి రాజీనామా ప్రకటించారు. తన లేబర్ పార్టీ నుంచి ఎదురవుతున్న ఒత్తిడికి తలొగ్గి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు స్టార్మర్ ప్రకటించారు. తాను తీసుకున్న ప్రతి నిర్ణయం తాను అమితంగా ప్రేమించే దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే విధంగానే ఉంటుందని, అందుకే తాను రాజీనామా చేస్తున్నానని 63 ఏండ్ల స్టార్మర్ పేర్కొన్నారు. తద్వారా గత పదేండ్లలో తరచుగా నాయకులు మారుతున్న పరిణామ క్రమంలో పదవి నుంచి వైదొలుగుతున్న ఆరవ ప్రధానిగా ఆయన నిలిచారు. కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని లేబర్ పార్టీ పాలక మండళ్లను కోరనున్నట్లు స్టార్మర్ తెలిపారు.లేబర్ పార్టీలో తన నాయకత్వానికి ఉన్న మద్దతు తగ్గిపోయిందని తన రాజీనామా ప్రసంగంలో స్టార్మర్ అంగీకరించారు. వరుస వివాదాలు, విధానపరమైన నిర్ణయాల మార్పులు, ప్రజా మద్దతు తగ్గడం వంటి పరిణామాల నేపథ్యంలో గత కొన్ని నెలలుగా స్టార్మర్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం విఫలమైందని బయటి నుంచే కాక లేబర్ పార్టీలోనుంచి కూడా విమర్శలు వెల్లువెత్తాయి.






# ఇండియాలోనూ ప్రారంభమైన ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ ( WETA) సేవలు








మహిళా సాధికారత, అభివృద్ధి మరియు నాయకత్వ వికాసమే లక్ష్యంగా అమెరికాలో విజయవంతంగా కొనసాగుతున్న ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్– WETA సేవలు ఇండియాలోనూ ప్రారంభమయ్యాయి.

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా అట్టహాసంగా జరిగిన వెటా ఇండియా ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్ , వివేక్ వెంకటస్వామి మరియు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి వెటా ఫౌండర్ మరియు చైర్‌పర్సన్ ఝాన్సీ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు భారతీయ మహిళా జాతీయ సమాఖ్య సీనియర్ లీడర్ ప్రేమ్ పావని, భారతీయ మహిళా మోర్చా తెలంగాణ శాఖ అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి మరియు వెటా ప్రతినిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అభితేజ కొండ, సునీత గంపా, శైలజా కల్లూరి, విశ్వ వేమిరెడ్డే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహిళలు ప్రతి



రంగంలో ముందంజలో నిలవాలంటే నాయకత్వ నైపుణ్యాలు, ఆర్థిక స్వావలంబన, సామాజిక అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళల విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో వెటా ఇండియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

అమెరికాలో ఇప్పటికే మహిళా అభివృద్ధి, నెట్‌వర్కింగ్, లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందిన వెటా.. ఇప్పుడు ఇండియాలోనూ మహిళలకు ఒక బలమైన వేదికగా మారబోతోందని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు, సామాజిక కార్యకర్తలు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు.

## బాటా ఆధ్వర్యంలో దేవీ శ్రీ ప్రసాద్ లైవ్ కాన్సర్ట్

బే ఏరియాలోని శాన్ జోస్ లో ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు దేవీ శ్రీ ప్రసాద్ లైవ్ కాన్సర్ట్ తో అదరగొట్టారు. బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా), బే ఏరియా ఎంటర్‌టైన్‌మెంట్స్, రియల్టర్ నాగరాజ్, అపెక్స్ కన్సల్టింగ్ సర్వీసెస్ సంయుక్తంగా నిర్వహించిన లైవ్ కాన్సర్ట్ గ్రాండ్ సక్సెస్ అయింది. సంగీతం, ఉత్సాహం, సామాజిక స్ఫూర్తి ప్రతిబింబించిన ఈ ఈవెంట్‌లో వేలాదిమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. చార్ట్‌బస్టర్ హిట్స్, నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించిన ఈ కాన్సర్ట్ దాదాపు 3 గంటల పాటు సాగింది. తన ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్‌తో దేవీ శ్రీ ప్రసాద్ పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ అలరించారు. డీఎస్పీతోపాటు కార్తీక్, సమీరా భరద్వాజ్, రీతా, సాగర్, డ్యాన్సర్లు అలరించారు. 27 ఏళ్ల క్రితం సంగీత దర్శకుడిగా దేవీ సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టానని, ఇప్పుడు నటుడిగా మొదటి సినిమా కూడా అమ్మవారి కథతో మొదలుబెట్టడం సంతోషంగా ఉందన్నారు. సంగీత దర్శకుడిగా విజయవంతం అయినట్లుగానే నటుడిగా మొదలుబెట్టిన ఈ కొత్త అధ్యాయం కూడా అంతే విజయవంతంగా ఉంటుందని ఆశిస్తున్నానని చెప్పారు. 2008 నుంచి తన అమెరికా కాన్సర్ట్ టూర్లలో శాన్ జోస్ ఎప్పుడూ ప్రత్యేకమైనదేనని దేవీ అన్నారు. బాటా మద్దతు ఇందుకు కారణమని చెప్పారు. ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ కావడానికి కృషి చేసిన బాటా టీమ్, వాలంటీర్లు, స్పాన్సర్లు, సపోర్టర్లకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. నెలల తరబడి ప్లానింగ్ చేసి ఎటువంటి లోటు లేకుండా ఈ ఈవెంట్‌ను విజయవంతం చేసిన బాటా ఆర్గనైజింగ్ టీమ్‌కు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## బ్రిటన్ శస్త్రచికిత్స పితామహుడు మహర్షి సుశ్రుతుడు కాంస్య విగ్రహావిష్కరణ

అత్యంత పురాతన శస్త్రచికిత్స కళాశాలలో మొదటి శస్త్రచికిత్స నిపుణుడు సుశ్రుతుడు. భారతదేశానికి చెందిన మహర్షి సుశ్రుతుడు ఒక దార్శనిక శస్త్రచికిత్స నిపుణుడు. సుమారు 2600 సంవత్సరాల క్రితమే ఆయన 300 కి పైగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. 124 రకాల శస్త్రచికిత్స పరికరాలను ఆవిష్కరించారు. ఈ విజ్ఞానాన్ని బావితరాలకు అందించే ఉద్దేశంతో ప్రారంభంలోనే మొట్టమొదటి శస్త్రచికిత్స గ్రంథమైన సుశ్రుత సంహిత ' ను రచించారు. 2600 ఏళ్ల క్రితం ప్రపంచంలో చాలాభాగం శస్త్రచికిత్స శాస్త్రన్ని అర్థం చేసుకోవడానికి కూడా ప్రారంభించని కాలంలో భారతదేశం అప్పటికే సుశ్రుత సంహిత ద్వారా వందలాది శస్త్రచికిత్స విధానాలు పరికరాలు పునర్నిర్మాణ పద్ధతులు వైద్య నీతిని నమోదు చేసింది. ఆధునిక ప్లాస్టిక్ సర్జరీకి చాలా కాలం ముందు సుశ్రుతుడు నుదుటి చర్మపు పొరలు ఉపయోగించి నాసిక పునర్నిర్మాణం చేసేవాడు. ఆధునిక ప్రపంచంలో వైద్య నీతి నియమ బద్ధము కావడానికి చాలా కాలం ముందే ఆయన వైద్య క్రమశిక్షణ, శస్త్రచికిత్స శిక్షణ, నీతి సూత్రాలను నిర్దేశించారు. యూకే లో స్థిరపడిన తెలుగు శస్త్రచికిత్స నిపుణుడు ప్రొఫెసర్ చంద్ర చెరువు కృషి ఫలితంగా నేడు ప్రపంచం మొత్తం మహర్షి సుశ్రుతుడు ని 'శస్త్రచికిత్స పితామహుడు' గా ఏకగ్రీవంగా అంగీకరిస్తుంది. ప్రారంభంలోనే మొట్టమొదటి అతిపెద్ద శస్త్రచికిత్స సంస్థగా పేరుగాంచిన రాయల్ కాలేజీ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఎడిన్ బర్గ్ (స్థాపన 1505) మహర్షి సుశ్రుతుడి 90 కిలోల కాంస్య విగ్రహాన్ని తన ప్లే ఫేయిర్ ఆడిటోరియంలో' ఆవిష్కరించింది.







# ఛార్లెట్ నగరంలో... జూలై 17 నుంచి 19 వరకు టిటిఎ మహాసభలు

అమెరికాలో తెలంగాణ అసోసియేషన్లలో పెద్దదైన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) మహాసభలు ఛార్లెట్ నగరంలో జూలై 17 నుండి 19 వరకు వైభవంగా నిర్వహిస్తున్నారు. మహాసభల నిర్వహణ కోసం డల్లాస్ నుండి మెయిన్ కన్వీనర్ మరియు షార్లెట్ లోకల్ కోఆర్డినేటర్ల నేతృత్వంలో సుమారు 500 నుండి 600 మంది సభ్యులతో కూడిన కమిటీలు రాత్రింబవళ్లు శ్రమించినట్లు ప్రెసిడెంట్ నవీన్ మల్లిపెద్ది పేర్కొన్నారు. ఈ మూడు రోజుల వేడుకల్లో భాగంగా పలు ప్రత్యేక ఫోరమ్‌లను ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**వివిధ కమిటీల నియామకం**

టిటిఎ మహాసభలను వైభవంగా నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో వివిధ కమిటీలను ఏర్పాటు చేసి వారికి చైర్ లను, కో చైర్ లను, సభ్యులను ఏర్పాటు చేశారు. వీరంతా గత ఆరునెలలకు పైగా మీటింగ్ లు పెట్టుకుని కార్యక్రమాలను ప్లాన్ చేశారు. నవీన్ రెడ్డి మల్లిపెద్ది ప్రెసిడెంట్, ప్రవీణ్ చింత కన్వీనర్, నరేన్ దేవరపల్లి కన్వెన్షన్ కో ఆర్డినేటర్, గణేశ్ మాధవ్ వీరమనేని ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, శివారెడ్డి కొల్ల జనరల్ సెక్రటరీ, సహోదర్ పెద్దిరెడ్డి ట్రజరర్, కవితారెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నిశాంత్ సిరికొండ, స్వాతి, ప్రదీప్ మెట్టు, నరసింహ పెరుక, మనోహర్, అమిత్ రెడ్డి సురకంటి, జ్యోతిరెడ్డి, ఉషారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి గాలి తదితరులు ఈ కార్యక్రమ నిర్వహణకు కృషి చేస్తున్నారు. సురేష్ రెడ్డి వెంకన్నగరి, సంతోష్ గంటారం, అభిలాష్ రెడ్డి, కార్తిక్ నిమ్మల తదితరులు కూడా ఈ మహాసభలకోసం కృషి చేస్తున్నారు. బ్యాంక్వెట్ కమిటీలో పల్లవి రెడ్డి రామిడి చైర్ సురేష్ గొర్స కో-చైర్, శిరీష చింతకుంట కో-చైర్ , భార్గవి తమ్మి ఇందులో సభ్యులుగా ఉన్నారు. బిజినెస్ ఫోరం కమిటీలో శ్రావణ్ కుమార్ వంగూరు చైర్ గా ఉన్నారు. కల్చరల్ కమిటీలో విజయ్ పిల్లి ఉన్నారు. తెలంగాణ నుంచి పలువురు రాజకీయ నాయకులు మహాసభలకు వస్తున్నారు. సినీరంగం నుంచి ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, దేవిశ్రీ ప్రసాద్ ఈ మహాసభలకు వస్తున్నారు.















వీరితోపాటు పలువురు గాయనీగాయకులు కూడా వస్తున్నారు. ప్రముఖ డాక్టర్లు గురవారెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ వేణుమాధవ్ రెడ్డి, బిజినెస్ ప్రముఖులు డా. ఎం.ఎస్. రెడ్డితోపాటు పలువురు సినీనటీనటులు కూడా ఈ మహాసభలకు వస్తున్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ, నటుడు జేడి చక్రవర్తి, సునీల్, నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి తదితరులు ఈ మహాసభలకు వస్తున్నారు. బాంక్వెట్ రోజు ఆరెంజ్ స్ట్రీట్ బ్యాండ్ వాళ్ళ సంగీత విభావరి ఉ ంటుంది. తరువాతిరోజు థియరీ బ్యాండ్ వాళ్ళ సంగీత విభావరి, చివరిరోజున ఎం.ఎం. కీరవాణి సంగీత విభావరి ఉంటుంది. పరంపర నృత్యకళాకారిణులు ప్రత్యేక నృత్య కార్యక్రమాలు, గ్రెగొరి హ్యాంకాక్ డ్యాన్స్ థియేటర్ వారి నృత్యకార్యక్రమాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు మహాసభల్లో ఏర్పాటు చేశాము. సాహిత్య కార్యక్రమాలను కూడా ఆకట్టుకునేలా ఏర్పాటు చేస్తున్నారు. సంగీత దశావధానం పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో సంగీత దిగ్గజం శ్రీ శరత్ చంద్ర పాల్గొంటున్నారు. అలాగే గేయకారులకు గీతాంజలి పేరుతో నిర్వహించే కార్యక్రమంలో ప్రఖ్యాత గీత రచయిత, గాయకుడు మరియు సంగీత దర్శకుడు శ్రీ కాసర్ల శ్యామ్ గారి ఆధ్వర్యంలో, శ్రీమతి శారదా అకునూరి మరియు ధీరజ్ గారి ప్రదర్శనలు ఉంటాయి. సాహిత్యోపన్యాసము పేరుతో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ హృద్రోగ నిపుణులు మరియు సాహిత్య పండితులు డా. అల్లా శ్రీనివాస్ రెడ్డి గారి ప్రసంగం ఉంటుంది. జానపద మరియు సాంప్రదాయ గీతాలు కార్యక్రమంలో బహుముఖ గాయని మరియు పేరడీ నిపుణురాలు డా. అరుణా సుబ్బారావు గారు పాటలు పాడనున్నారు. ఇలా ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేశాము.

'టి.టి.ఎ యూత్ బ్యాంక్వెట్' మరియు 'యూత్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇందులో రసవత్తరమైన సంగీతం, లైవ్ వినోద కార్యక్రమాలు. ఇంటరాక్టివ్ నాస్కార్ సిమ్యులేషన్స్. హై-ఎనర్జీ డ్యాన్స్ ఫ్లోర్, రుచికరమైన విందు భోజనం. ప్రత్యేక అతిథులతో 'మీట్ అండ్ గ్రీట్' వంటి కార్యక్రమాలు ఉంటాయి. వినూత్న ఆలోచనలు, సృజనాత్మకత కలిగిన 12 నుండి 18 సంవత్సరాల లోపు విద్యార్థుల కోసం ప్రముఖ వ్యాపార ప్రదర్శన 'షార్క్ ట్యాంక్' తరహాలో 'యూత్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి భారీ నగదు బహుమతులతో పాటు, ఇంటర్న్‌షిప్ చేసే సువర్ణావకాశం లభించనుంది. బిజినెస్ ఫోరమ్‌లో ఐమాక్ డెన్వర్ సీఓ, ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త , నోబెల్ ప్రైజ్ నామినీ డా.ఎం.ఎస్.రెడ్డి ముఖ్య వక్తగా హాజరుకానున్నారు. నూతన వధూవరుల పరిచయాల కోసం 'మూడు ముళ్ల అనుబంధం... టీటీఏ మ్యాట్రిమోనీ తో ఆరంభం' అనే నినాదంతో ప్రత్యేక 'మ్యాట్రిమోనీ మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ వేడుకల్లో భాగంగా జులై 19న తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో 'శ్రీ శ్రీనివాస కళ్యాణం' అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల నుండి ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకులు, ఉత్సవ మూర్తుల సమక్షంలో ఈ కళ్యాణోత్సవం జరగనుంది అలాగే అందాల పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. టిటిఎ మెగా కన్వెన్షన్ 2026' లో భాగంగా శనివారం, జులై 18వ తేదీన భారీ సాంస్కృతిక, సంగీత విభావరిని ప్లాన్ చేశారు. ప్రవాస తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించేందుకు టాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకులు, టాప్ మ్యూజిక్ బ్యాండ్స్ ఈ వేదికపై




సందడి చేయనున్నారు. ఈ మెగా ఈవెంట్‌లో ప్రధాన ఆకర్షణగా రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ( పాల్గొననున్నారు. ఆయన సంగీతం అందించిన తాజా చిత్రం 'ఎల్లమ్మ' మూవీ సాంగ్ లాంచ్‌తో పాటు స్టేజ్ పై లైవ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను అలరించనున్నారు.

**'త్రీఓరీ' (Threeory) లైవ్ కాన్సర్ట్:** సౌత్ ఇండియాలోనే విశేష ఆదరణ పొందిన పాపులర్ ఫ్యూజన్ మ్యూజిక్ బ్యాండ్ 'త్రీఓరీ' తమ అద్భుతమైన లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌తో ఈ వేడుకల్లో హోరెత్తించనుంది. 'పరంపర' లైవ్ పర్ఫార్మెన్స్: తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా 'పరంపర' బృందం ప్రత్యేక నృత్య ప్రదర్శన ఇవ్వనుంది. వీరికి తోడుగా ప్రముఖ యాంకర్లు, సింగర్లు ఈ ఈవెంట్‌లో భాగం కానున్నారు.

టిటిఎ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది, కన్వీనర్ ప్రవీణ్ చింత, కోఆర్డినేటర్లు నరేన్ దేవరపల్లి, శేఖర్ రెడ్డి లతో కూడిన కోర్ కమిటీ నేతృత్వంలో ఈ సభలు జరుగుతున్నాయి. ఈ వేడుకలకు మెగా స్పాన్సర్‌గా 'రాజపుష్ప ప్రాపర్టీస్', గ్రాండ్ స్పాన్సర్లుగా అద్విత్రి గ్రూప్, ప్రైమ్ గ్రూప్ తదితర కార్పొరేట్ సంస్థలు వ్యవహరిస్తున్నాయి.















# ఆటా 19వ మహాసభలు జూలై 31 - ఆగస్టు 2 వరకు పలు కార్యక్రమాలు... ప్రముఖుల రాక






అమెరికా తెలుగు సంఘం (ఆటా) ప్రతిష్టాత్మక 19వ మహాసభలకు సర్వం సిద్ధమవుతోంది. జూలై 31, ఆగస్టు 1, 2 తేదీలలో బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ మహాసభలకోసం ఎన్నో కమిటీలు గత 6 నెలలకుపైగా పనిచేస్తూ కార్యక్రమాలను ఫైనలైజ్ చేశాయి. ఈ మహాసభలకు రావాల్సిందిగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు, మంత్రులను, ఇతర పార్టీల నాయకులను ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ఇతర కాన్ఫరెన్స్ నాయకులు స్వయంగా కలిసి ఆహ్వానించారు. సాహితీవేత్తలు, సినీరంగానికి చెందిన నటీనటులు, సంగీత దర్శకులు, గాయనీ గాయకులు, బిజినెస్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఆయా రంగాల ప్రముఖులు సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు ఆటా నాయకులు చెప్పారు. అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో జూలై 31 నుండి ఆగష్టు 2, 2026 వరకు బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న 19వ ఆటా అంతర్జాతీయ మహాసభలలో ఈసారి యువత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా, వినూత్నంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపకల్పన చేసినట్లు ఆటా యూత్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈసారి మహాసభలలో యువతకు అత్యంత ప్రత్యేక ఆకర్షణగా జూలై 31 (శుక్రవారం) నాడు బాల్టిమోర్ హార్బర్‌లో భారీ క్రూజ్ పార్టీని నిర్వహించనున్నారు. 16 నుండి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ క్రూజ్



పార్టీలో పాల్గొనవచ్చు. సుమారు 4 గంటల పాటు సాగే ఈ నౌకాయానంలో అల్లాడించే డీజే (DJ) సంగీతం, డ్యాన్స్, యువతకు నచ్చే సమకాలీన వాతావరణం ఉంటాయి. పాల్గొనే వారి సంఖ్య: ఈ ఈవెంట్ కోసం 250 మందికి పైగా యువత హాజరవుతారని భావిస్తున్నారు. రద్దీని బట్టి ఒకటి లేదా రెండు బోట్లను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారు. క్రూజ్ కంపెనీ ఇచ్చే సాధారణ ఆహారం కాకుండా, కన్వెన్షన్ సెంటర్ ఫుడ్ చైర్ పర్యవేక్షణలో స్థానిక భారతీయ రెస్టారెంట్ల నుండి ప్రత్యేకంగా తెప్పించిన అథెంటిక్ ఇండియన్ వంటకాలను వడ్డించనున్నారు. ఈ క్రూజ్ పార్టీలో యువతతో కలిసి సందడి చేయడానికి ఒకటి లేదా ఇద్దరు ప్రముఖ సినిమా సెలబ్రిటీలు మరియు క్రీడాకారులు కూడా హాజరుకానున్నారు. శనివారం ఉదయం వైద్యులు (Doctors), న్యాయవాదులు (Lawyers), క్రీడా రంగ నిపుణులు మరియు అమెరికాలోనే పుట్టి పెరిగిన విజయవంతమైన తెలుగు ప్రతినిధులతో ప్రత్యేక ప్యానెల్ చర్చలు ఉంటాయి. ఇది యువతకు నెట్‌వర్కింగ్ మరియు కెరీర్ గైడెన్స్‌కు ఎంతో ఉపయోగపడనుంది. శనివారం సాయంత్రం హోటల్ లోపల యువత కోసం భారీ బ్యాంక్వెట్ డిన్నర్, సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత కచేరీ ఉంటాయి. ఈ వేదికపై ప్రముఖ పాప్ సింగర్స్ మరియు ట్రెండింగ్ సెలబ్రిటీలు పర్ఫామ్ చేయనున్నారు. శుక్రవారం జరిగే క్రూజ్ పార్టీ టికెట్ ధర $60 గా నిర్ణయించారు. అయితే, ఆటా మెయిన్ కాన్ఫరెన్స్ టికెట్ తీసుకున్న వారికి శనివారం నాటి ప్యానెల్ డిస్కషన్లు మరియు యూత్ బ్యాంక్వెట్ ఈవెంట్లు పూర్తిగా



ఉచితం. అమెరికాలోని వివిధ రాష్ట్రాల (కాలిఫోర్నియా, న్యూయార్క్, నార్త్ కరోలినా తదితర) నుండి వచ్చే తెలుగు యువత ఒకరినొకరు కలుసుకోవడానికి, కొత్త స్నేహాలను ఏర్పరచుకోవడానికి మరియు తెలుగు సంస్కృతిని కాపాడుకోవడానికి ఆటా యూత్ కాన్ఫరెన్స్ ఒక అద్భుతమైన వేదిక అని, ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఈ వేడుకలను గ్రాండ్ సక్సెస్ చేయాలని యూత్ కమిటీ సభ్యులు కోరారు.

మరోవైపు ఈ మహాసభలకోసం వివిధ పోటీలను కూడా ఏర్పాటు చేశారు. మహాసభల నిర్వహణకు ముందుగా ప్రధాన నగరాల్లో ప్రత్యేక పోటీలను నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఝుమ్మంది నాదం" (గాన పోటీలు) మరియు "సయ్యంది పాదం" (నృత్య పోటీలు) జరిగాయి. అలాగే అందాల పోటీలను కూడా నిర్వహించారు. వర్జీనియా, చికాగో, డెలావేర్ వ్యాలీ, న్యూజెర్సీ, ఆర్లాండో, ఆస్టిన్, ఫీనిక్స్, అట్లాంటా, డల్లాస్, రాలీతో పాటు




















అమెరికాలోని అనేక ప్రధాన నగరాలలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రతి నగరంలో సగటున 150 నుండి 200 మంది వరకు పాల్గొన్నారు. సంగీతం, క్లాసికల్, మోడరన్ నృత్యాలు, జానపద కళలు వంటి వివిధ విభాగాల్లో ప్రదర్శనలు ఇచ్చేందుకు పలువురిని ఆహ్వానించారు. తెలుగు సంగీతం, సాహిత్యం, నృత్య సంప్రదాయాలు, కళా వైభవం మరియు మన సంస్కృతి గొప్పతనాన్ని యువతకు పరిచయం చేసే సాంస్కృతిక విద్యాలయాలు. అమెరికా వంటి బహుళ సంస్కృతులు, భాషలు, జాతులు కలిసి జీవిస్తున్న సమాజంలో పెరుగుతున్న తెలుగు పిల్లలకు తమ మూలాలను గుర్తు చేస్తూ, తమ సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించే విలువైన వేదికలుగా ఇవి నిలుస్తున్నాయి.

తెలుగు భాష, సంస్కృతి, కళలు కేవలం వినోదానికి సంబంధించిన అంశాలు కావు; అవి మన చరిత్రకు, మన సంప్రదాయాలకు, మన కుటుంబ విలువలకు, మన అస్థిత్వానికి ప్రతీకలు. విదేశాల్లో జన్మించి పెరుగుతున్న రెండవ, మూడవ తరం యువతకు తమ మూలాలను పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ సంస్కృతిని అర్థం చేసుకున్న యువత ఇతర సంస్కృతులను కూడా మరింత గౌరవించే విశాల దృక్పథాన్ని ఈ మహాసభల్లో పాల్గొనేందుకు సినీరంగానికి చెందిన పలువురు కళాకారులు వస్తున్నారు. హీరో, హీరోయిన్లతోపాటు, సంగీత దర్శకులు, గాయనీగాయకులు వస్తున్నారు. కాన్ఫరెన్స్‌లో సినీ




తారల సందడితో పాటు సంగీత ప్రియులను అలరించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్, అలాగే యువతను ఆకట్టుకునే ప్రముఖ 'నిరవల్' లైవ్ మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అలాగే యువతలోని ప్రతిభను వెలికితీయడానికి సరికొత్త వేదికను సిద్ధం చేసింది. ఈ వేడుకల్లో భాగంగా షార్ట్ ఫిల్మ్ , రీల్స్, ఫోటోగ్రఫీ విభాగాల్లో భారీ పోటీలను ఏర్పాటు చేశాము. తమలోని కళాత్మక ఆలోచనలకు దృశ్య రూపం ఇచ్చే వర్ధమాన కళాకారులకు ఇదొక సువర్ణావకాశం. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి టాలీవుడ్ ప్రముఖ సినీ సెలబ్రిటీల చేతుల మీదుగా పురస్కారాలను అందజేయనున్నాము. వెండితెర దిగ్గజాల సమక్షంలో ప్రతిభను చాటుకోవడమే కాకుండా, వారి నుండే ప్రశంసలు పొందే వీలుండటంతో క్రియేటివ్ మైండ్స్ ఈ పోటీలపై ఆసక్తిని చూపుతోంది. అమెరికాలోని ప్రవాస తెలుగు వారి ప్రముఖ సంస్థ 'అమెరికా తెలుగు సంఘం' (ఆటా), ప్రముఖ ఓటీటీ, టీవీ ప్లాట్‌ఫారమ్ 'జీ5 టీవీ'



నవలల పోటీల మొత్తం బహుమతుల విలువ 2 లక్షల రూపాయలు. నవలల నేపథ్యం ప్రపంచంలో ఎక్కడైనా కావచ్చు, కానీ అది తెలుగువారి జీవితానికి సంబంధించినదై ఉండాలి. అమెరికాలో నివసిస్తున్న వారికోసం కథలు, కవితల పోటీలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నాము. సప్త సముద్రాలు దాటినా తమ గుండె లోతుల్లోని భావాలను, సృజనాత్మకతను కథలు, కవితల రూపంలో వెలిబుచ్చాలనుకునే ప్రవాస తెలుగు రచయితలకు ఇది ఒక అపూర్వ పోటీగా నిలవనున్నది. ఆటా ఇచ్చే ఈ అవకాశాన్ని రచయితలు ఉ



సంయుక్తంగా సరికొత్త వ్యాపార ఆలోచనలతో దూసుకుపోతున్న యువ పారిశ్రామికవేత్తల కోసం ఒక ప్రతిష్టాత్మక వేదికను సిద్ధం చేశాయి. 'ఐడియా బాజ్ స్టార్టప్ కాంపిటీషన్" పేరుతో నిర్వహిస్తున్న ఈ పోటీ, తమ స్టార్టప్‌లను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని భావించే వారికి ఒక అద్భుతమైన అవకాశంగా నిలవనుంది. పెళ్లి సంబంధాలను వెతుకుతున్న వారికి ఆటా మ్యాట్రిమోని ఒక అద్భుతమైన వేదికను అందిస్తోంది. రెండవ తరం యువత మరియు వారి తల్లిదండ్రులకోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము. 19వ ఆటా కాన్ఫరెన్స్, యూత్ కన్వెన్షన్" సందర్భంగా అమెరికా తెలుగు సంఘం సాహిత్య విభాగం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక సాహిత్య పోటీల నిర్వహణకు పూనుకుంది. అమ్మ భాష అభరణాలైన అక్షరాలను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా కవులు, రచయితల సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నాము. సాహిత్యాభిమానులను అలరించేలా అంతర్జాతీయ అమెరికా జాతీయ స్థాయిలో రెండు వేర్వేరు విభాగాలుగా ఈ పోటీలు సాగనున్నాయి. ప్రపంచంలోని ఏ ప్రాంతంలో నివసిస్తున్న తెలుగు రచయితలైనా పాల్గొనేందుకు వీలుగా నవలల పోటీలను నిర్వహిస్తున్నాము.

పయోగించుకోవాలని కోరుతున్నాము.

**ఆకట్టుకోనున్న 'అష్టావధానం', కవిసమ్మేళనాలు**

ఆగష్టు 2 (ఆదివారం) నాడు బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం నుండి సాయంత్రం వరకు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచే పలు సాహిత్య ప్రక్రియలను రూపకల్పన చేశారు.ప్రత్యేక ఆకర్షణగా డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ 'అష్టావధానం'ఈ సాహిత్య ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా అవధాని శేఖర, బ్రహ్మశ్రీ, శతావధాని డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గారి చేత అష్టావధానం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ వాగ్గేయకారుడు, కవి శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, ప్రముఖ అవధాన కవి డా॥ నరాల రామిరెడ్డి, శ్రీ జయదేవ్ మెట్టుపల్లి తదితరులు హాజరవుతున్నారు.

ఆటా కోర్ కమిటీ ప్రెసిడెంట్ జయంత్ చల్లా, కన్వీనర్ శ్రీధర్ బనాలా, కోఆర్డినేటర్ రవి చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేములు, డైరెక్టర్ సుధీర్ దామిడి లతో కూడిన బృందం ఈ వేడుకలను పర్యవేక్షిస్తోంది.















# ఆటా సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి స్పందన



అమెరికన్ తెలుగు సంఘం (ఆటా) ఫిలడెల్ఫియా ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఝుమ్మంది నాదం', 'సయ్యంది పాదం', మరియు అందాలపోటీలకు అద్భుతమైన స్పందన లభించింది. ఈ పోటీలు జూన్ 13, 2026 న పెన్సిల్వేనియాలోని వెస్ట్ చెస్టర్ లో గల స్టెట్సన్ మిడిల్ స్కూల్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక తెలుగు కమ్యూనిటీలలోని ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఈ పోటీలు రాబోయే 19వ ఆటా కాన్ఫరెన్స్ అండ్ యూత్ కన్వెన్షన్ కు క్వాలిఫైయింగ్ రౌండ్లుగా ఉపయోగపడతాయి. ఈ జాతీయ స్థాయి మహాసభల ఫైనల్స్‌లో ఉత్తర అమెరికా అంతటా ఎంపికైన విజేతలు తుది పోరులో తలపడనున్నారు. ఈ స్థానిక పోటీలలో వివిధ విభాగాలలో 150 మందికి పైగా పోటీదారులు పాల్గొనగా, 10 మందికి పైగా ఉన్న ప్రముఖ న్యాయనిర్ణేతల (జడ్జీల) ప్యానెల్ వీరి ప్రతిభను అంచనా వేసింది. విజేతలు మరియు రన్నరప్‌లను ఎంపిక చేసింది. వారికి ఆటా ట్రోఫీలను అందించారు. నేషనల్ ఫైనల్స్‌లో వారు తమ స్థానాలను ఖాయం చేసుకున్నారు.

ఈ కార్యక్రమాలను అరుణ్ రుద్ర (రీజినల్ డైరెక్టర్), ముజీబిర్ రెహమాన్ (చైర్ - ఝుమ్మంది నాదం), శ్రావణి రుద్ర (లోకల్ కోఆర్డినేటర్), మరియు నీలవాణి కందుకూరి (ఉమెన్ కోఆర్డినేటర్) లు ముందుండి విజయవంతంగా నిర్వహించారు. ఆటా మాజీ అధ్యక్షుడు పరమేష్ భీంరెడ్డి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ రాజు కాకర్లలు తగిన మార్గదర్శకత్వం, పర్యవేక్షణ అందించగా.. రీజినల్ కోఆర్డినేటర్లు ప్రమోద్ సంగని, వేణు బండి, మరియు వంశీ క్షేత్రస్థాయిలో విలువైన మద్దతును అందించారు. పోటీదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు మద్దతుదారుల నుండి లభించిన భారీ స్పందన.. తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో కమ్యూనిటీకి ఉన్న ఉత్సాహాన్ని, నిబద్ధతను ప్రతిబింబించింది. విజేతలు మరియు రన్నరప్‌లందరికీ ఆటా నాయకత్వం అభినందనలు తెలియజేసింది. అలాగే ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ, తల్లిదండ్రులు, గురువులు మరియు జడ్జీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.








# ఆటా ఆధ్వర్యంలో ఘనంగా ఝుమ్మంది నాదం

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో న్యూజెర్సీలో నిర్వహించిన ఝుమ్మంది నాదం, సయ్యంది పాదం, బ్యూటీ పేజెంట్ 2026 సెమీ ఫైనల్ ఘనంగా జరిగాయి. 19వ ఆటా కాన్ఫరెన్స్ యూత్ కన్వెన్షన్‌లో భాగంగా న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో జరిగిం. ఈ కార్యక్రమానికి ప్రవాస తెలుగు కుటుంబాలు, కమ్యూనిటీ నాయకులు, కళాభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకలో మొత్తం 150 మంకి పైగా పోటీదారులు పాల్గొని తమ ప్రతిభను పదర్శించారు. న్యూజెర్సీతో పాటు పరిసర రాష్ట్రాల నుంచి దాదాపు 350కి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. ఝుమ్మంది నాదం సంగీత పోటీలో సుమారు 70 మంది శాస్త్రీయ, సినీ గీతాలను ఆలపిస్తూ తమ మధుర గానంతో ప్రేక్షకులను అలరించారు. అనంతరం జరిగిన సయ్యంది పాదం నృత్య పోటీలో మరో 70 మంది కళాకారులు కూచిపూడి, భరతనాట్యం తదితర భారతీయ శాస్త్రీయ నృత్యాలతో పాటు జానపద, దేశభక్తి, సినీ గీతాలకు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచిన బ్యూటీ పేజెంట్ 2026 సెమీ ఫైనల్స్‌లో 35 మంది పోటీదారులు పాల్గొని తమ వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సంస్కృతి పట్ల అవగాహనను ప్రదర్శించారు. విజేతలకు క్రౌన్లు, మెడల్స్ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో జులై 31  ఆగస్ట్ 2, 2026 వరకు మేరీల్యాండ్ రాష్ట్రంలోని బాల్టిమోర్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక 19వ ఆటా మహాసభలు, యత్ కన్వెన్షన్ పట్ల ప్రవాస తెలుగు సమాజంలో మరింత ఉత్సాహం నెలకొం. కార్యక్రమానికి హాజరైన అతిథులందరినీ బాల్టిమోర్‌లో జరిగే మహాసభలకు న్యూజెర్సీ బృందం ప్రత్యేకంగా ఆహ్వానించిం. ఈ కార్యక్రమానికి ఈవెంట్ కో ఆర్డినేటర్ లలిత మలే, మహిళా కో ఆర్డినేటర్ గీతా రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్లు కృష్ణ మోహన్ మలే, ప్రదీప్ కట్టా, ప్రసాద్ ఆకుల, రీజినల్ డైరెక్టర్ విలాస్ జంబుల, మెంబర్‌షిప్ చైర్ శ్రీకాంత్ తుమ్మల, కాన్ఫరెన్స్ నేషనల్ కో ఆర్డినేటర్ శరత్ వేముల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు శ్రీనివాస్ దార్గుల, సంతోష్ రెడ్డి తదితరులు విజయవంతంగా నిర్వహించారు.



బ్యూటీ పేజెంట్, సయ్యంది పాదం, ఝుమ్మంది నాదం చైర్లు, కమిటీ సభ్యులు జడ్జీలు, వాలంటీర్లు, లోకల్ కోఆర్డినేటర్ల సేవలను ఆటా నాయకత్వం ప్రత్యేకంగా అభినంంచిం. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, కన్వీనర్ శ్రీధర్ బానాల, ట్రస్టీలు శ్రీనివాస్ దార్గుల, వినోద్ కొడూర్, విజయ్ కుందూర్, ట్రెజరర్ శ్రీకాంత్ గుడిపాటి, శ్రీకాంత్ తుమ్మల, హరీష్ బత్తిని తదితరులు నిర్వాహక బృందాన్ని అభినందించారు. బాల్టిమోర్ మహాజసభలను మరింత విజయవంతం చేయాలని వారంతా పిలుపునిచ్చారు. బ్యూటీ పేజెంట్ 2026 విజేతలు వీళ్లే : మిస్ టీన్ ఆటా– సహన మంతెన , మిస్ ఆటా– ఇషితా రెడ్డి, మిస్టర్ టీన్ ఆటా– సంకీర్త్ మాలసంద్రం, మిస్టర్ ఆటా– స్పర్శ్ ఊటుకూరి, మిసెస్ ఆటా– తేజస్వి వూరే.




# అమెరికాలో ఘనంగా మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (MATA) 2వ మహాసభలు

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా)2వ మహాసభలు ఘనంగా జరిగాయి. అమెరికాలో తెలుగు సంసృతి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మాటా అసోసియేషన్ ముందు ఉంటుంది. పెన్సిల్వేనియాలోని గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్ పో సెంటర్ ఫెయిర్ గ్రౌండ్ లో రెండు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహించారు దాదాపు 8,000 కు పైగా ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.పలువురు సినీ ప్రముఖులు నిఖిల్ సిద్ధార్థ, దేవిశ్రీ ప్రసాద్, జయప్రద, ఐశ్వర్య రాజేష్, సుమన్, ఆలీ, యాంకర్ ప్రదీప్ మాచిరాజు,యాంకర్ సుమా, అదిరే అభి, శివారెడ్డి, మిమిక్రీ రమేష్ తదితరులు పాల్గొని ఆహుతులను అలరించారు. గాయకుడు రామ్ మిరియాల లైవ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో ప్రముఖ నటి జయప్రద కు మాటా లైఫ్ టైమ్ అవార్డుతో సత్కరించారు. డా. ఎం యస్ రెడ్డికి, డాక్టర్ హరినాత్ పొలిచర్ల కు 'ప్రైడ్ ఆఫ్ ఇండియా ' అవార్డులు ప్రదానం చేశారు.

వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురికి మాటా 'ఎక్సలెన్స్ అవార్డులు అందించారు. టి పి శ్రీనివాస్ రావు ( బిజినెస్, ఎంటర్ప్రెన్యూర్), సాయినాథ్ కర్నాటి ( యంగ్ ఎంటర్ప్రెన్యూర్), స్వాతి అట్లూరీ (ఆర్ట్స్ అండ్ కల్చరల్), దాము



గేదెల( కమ్యూనిటీ సర్వీసెస్), డా. విజయ్ భాస్కర్ బోల్లం( హ్యూమనిటేరియన్ సర్వీసెస్), నాగేశ్వరరావు పూజారి (ఫిల్మ్ కేటగిరి), రాజు చామర్థి (గ్లోబల్ తెలుగు హెరిటెజ్), కృష్ణ మద్ది పట్ల (కమ్యూనిటీ సర్వీసెస్)లను అవార్డుల తో సత్కరించారు. సంగీత దర్శకుడు రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ లైవ్ కాన్సెర్ట్ తో ప్రేక్షకులను ఉర్రుతలుఊగించారు. ఈ కార్యక్రమంలో ఆడియో విజువల్ సాంకేతికత , లైటింగ్ నిర్వాహణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతీయ, తెలుగు, అంతర్జాతీయ వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. ఈ మహాసభలలో వ్యాపారం, నాయకత్వం, కృత్రిమ మేధ, మహిళా సాధికారత, న్యాయం, వైద్యం, సాహిత్యం, రాజకీయాలు,యువజన అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక ఫోరంలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నెట్ వర్కింగ్, సెలబ్రేటీ ఇంటరాక్షన్, ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకున్నాయి. మాటా అధ్యక్షుడు రమణ కిరణ్ దుద్దగి, కన్వీనర్ శ్రీధర్ గూడల నాయకత్వంలో వ్యవస్థాపకులు, అడ్వజరీ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ శ్యామల మరియు అడ్వజరీ కౌన్సిల్ సభ్యులు జితేందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. కో-కన్వేనర్ దాము గేదెల, టోనీ జన్ను , ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గూడూరు, సెక్రటరి విజయ్ భాస్కర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేశ్ చిలకపాటి , స్ప్రి చువల్ మెంబర్ షిప్ డైరెక్టర్ శిరీష గుండపునేని, ప్రోగ్రాం డైరెక్టర్ స్వాతి




అట్లూరి, ఇండియా కోఆర్డినేటర్ డా. విజయ్ భాస్కర్ బోల్గం, పబ్లిసిటీ మీడియా డైరెక్టర్ ప్రశాంత్ శ్రీ పెరంబదూర్, స్పోర్ట్స్ డైరెక్టర్ సురేష్ ఖజానా తదితరులు మాటా మహాసభలు విజయవంతం కావడానికి కీలక పాత్ర పోషించారు అని నిర్వాహకులు తెలిపారు.







# ఆంధ్రప్రదేశ్ ఐటీ , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దక్షిణ కొరియా పర్యటన విజయవంతం




లోకేష్ దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఇక్కడ మీలో ఉన్న ప్రతిఒక్కరూ ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లే. మీరు విజయాన్ని సాధించినప్పుడు, వ్యాపారం ప్రారంభించినప్పుడు, మంచి పేరును సంపాదించినప్పుడల్లా ఆంధ్రప్రదేశ్ గర్వపడుతుంది. మీరు వెళ్ళే ప్రతీచోట ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథను చెప్పాలన్నది నా ఆకాంక్ష. మీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. భారత్ లో కొరియాకు నమ్మకమైన భాగస్వామి ఆంధ్రప్రదేశ్. కియా లాంటి మరిన్ని సక్సెస్ స్టోరీల కోసం ఎదురు చూస్తున్నాం అన్నారు.



దక్షిణ కొరియాలో భారత రాయబారి గౌరంగలాల్ దాస్ తో సియోల్‌లో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు శాంసంగ్, ఎల్‌జీ, ఎస్‌కె, ఏఎస్ఐపీ–ఏపీఏసీటీ ఓశాట్‌ల ఆధారంగా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0కు అనుగుణంగా కొరియన్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు, చిప్ దిగ్గజాలను ఏపీకి రప్పించేందుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



దక్షిణ కొరియా బుసాన్ లోని ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ (Shoealls) ఫ్యాక్టరీని సందర్శించారు. రక్త ప్రసరణను ఉత్తేజపరచడం, కండరాల అలసటను తగ్గించడానికి మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, చిప్ ల అంతర్నిర్మిత టెక్నాలజీతో షూస్ తయారీ విధానాన్ని తిలకించారు. నడకలో అసౌకర్యాన్ని తగ్గించి, పాదాలను ఆరోగ్యవంతంగా ఉంచడానికి ప్రత్యేకమైన మెడిచియో వైబ్రేషన్ చిప్ లను అమర్చే విధానాన్ని పరిశీలించారు.



సియోల్ బిజినెస్ ఏజెన్సీ (SBA) కొరియన్ స్టార్టప్ ఫౌండర్లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల వెన్నెముకగా ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) ద్వారా "వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్" నినాదంతో ఐదేళ్లలో 20వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాం. భారతదేశ ఏఐ రాజధానిగా ఏపీని నిలపడమే మా ధ్యేయం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లోకి కొరియన్ స్టార్టప్‌లకు ఈ సందర్భంగా ఆహ్వానం పలికారు.



దక్షిణకొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్–హే సిసిలియా చుంగ్ తో సియోల్ లో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో అమలుచేస్తున్న 3S (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ – కొరియా ఇన్వెస్ట్ మెంట్ డెస్క్ ఏర్పాటుకు చొరవచూపాలని, ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. దక్షిణ కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీల ఏర్పాటుకు ఏపీ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వివరించారు



కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ (KOMEA) ఆధ్వర్యాన బుసాన్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్ లో టెస్టింగ్/సర్టిఫికేషన్ ల్యాబ్ లతో పాటు ఇంజన్లు, ప్రొపల్షన్, నావిగేషన్, డెక్ మెషినరీ, ఎలక్ట్రికల్స్, అవుట్‌ఫిట్టింగ్, ప్రత్యేక మెరైన్ పరికరాల తయారీ, అనుబంధ పార్క్ ఏర్పాటుకు KOMEA సభ్యులను స్వాగతించారు. ఏపీలో ప్రత్యేక కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ డెస్క్, ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, ఉమ్మడి నైపుణ్య శిక్షణ, ఆర్‌డీ సంస్థల ఏర్పాటుకు ఏపీ మారిటైమ్ బోర్డుతో భాగస్వామ్యం వహించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



దక్షిణ కొరియా ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్ లో ఏపీఈడీబీ ఆధ్వర్యాన అపెక్స్ – కొరియా (Andhra Pradesh External Engagement-Koreaµ) పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగం (Investor facilitation and outreach cell)ను ప్రారంభించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపే కొరియా సంస్థలకు, ఏపీ ప్రభుత్వానికి మధ్య అపెక్స్ కొరియా అనుసంధానకర్తగా పనిచేయనుంది.



శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ (సౌత్ కొరియా) సీనియర్ డైరెక్టర్, అపాక్ ఎంఎక్స్ బిజినెస్ హెడ్ శ్రీమతి హెలెనా పార్క్, డైరెక్టర్ బి టూ బి బిజినెస్ హీసూ యాంగ్, ఎంటర్ ప్రైజ్ బిజినెస్ గ్లోబల్ సేల్స్ హెడ్ వీపీ జున్ లతో సియోల్ లో భేటీ అయ్యారు. ఏపీలోని డేటా-సెంటర్ పైప్‌లైన్‌ను కేంద్రంగా చేసుకుని, డేటా సెంటర్లు, సర్వర్ తయారీ, సర్వీసింగ్‌తో కూడిన ఫుల్ ఏఐ-కంప్యూట్ స్టాక్ కోసం ఏపీని శాంసంగ్ భారతదేశ స్థావరంగా మార్చాలని కోరారు. ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు.





ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ సీఈవో ల్యూ జె చెయోల్ (Mr. Lyu Jae Cheol), ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సీఈవో హాంగ్ జు జియోన్ (Mr. Hong Ju Jeon) లతో సియోల్ లోని ఎల్ జీ ట్విన్ టవర్స్ లో విడివిడిగా భేటీ అయ్యారు. ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ నోయిడా, బెంగళూరు ప్రాజెక్టులను విస్తరిస్తూ విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్/జీసీసీ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.





కియా మోటార్స్ గ్లోబల్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టే హన్ లీ, ఇతర ఉన్నతస్థాయి బృందంతో సియోల్ లో సమావేశం అయ్యాను. కియా మోటార్స్ ప్రత్యేకంగా డిజైన్ చేసిన పీబీవీ వాహనాలతో సహ ఇంటిగ్రేటెడ్ ఈవీ, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి, ఏపీలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రపంచ మార్కెట్లకు సేవలందించడానికి విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సీకేడీ అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.




ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ ఒ ఎల్జీ ఓవర్సీస్ హోల్డింగ్ కంపెనీస్ హెడ్ యున్-జు కోహ్ (వీతీ.¯బఅ-యబ ఖూ౧)తో సియోల్ లో భేటీ అయ్యాను. కాకినాడ పోర్టు సమీపంలో పాలీస్టైరిన్ తయారీ కేంద్రం/సముదాయాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దక్షిణ కొరియాలోని ఎల్జీ కెమ్ అధునాతన కార్యకలాపాలను నమూనాగా తీసుకుని, మూలపేటలో ప్రపంచస్థాయి నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు.

దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ సంస్థ షూఆల్స్ (Shoealls) కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్&సీఈవో లీ చియాంగ్-గెన్ (Mr.Lee Cheong-geun)తో సియోల్‌లో భేటీ అయ్యారు. షూఆల్స్ సంస్థ ప్రభుత్వంతో చేసుకున్న ఎంవోయూ మేరకు ఏపీలో పాదరక్షల తయారీ యూనిట్ పనులను వేగంగా ప్రారంభించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రూ.300 కోట్లతో ఏర్పాటు కానున్న ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ఉపాధి లభిస్తుంది అన్నారు.



# తండ్రి గొప్పతనాన్ని చాటిన తానా పాఠశాల

అమెరికా రాజధాని ప్రాంతంలోని వర్జీనియాలో తానా- పాఠశాల ఆధ్వర్యంలో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా టీటీడీ పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్, తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన, మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తానా- పాఠశాల చైర్మన్ భాను మాగులూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ తండ్రి అంటే కేవలం ఒక వ్యక్తి కాదు. ఒక కుటుంబానికి బలమైన ఆధారం, మార్గదర్శి, రక్షకుడని ఆయన తెలిపారు. ఎన్నారైలకు, వారి కుటుంబ సభ్యులకు వంద టిక్కెట్లు జారే చేస్తున్నామన్నారు. అలాగే అమెరికాలోని ఆరు నగరాలలో శ్రీనివాస కళ్యాణం జరిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన మాట్లాడుతూ జీవితంలో ప్రతి అడుగులోనూ మనకు ధైర్యం, క్రమశిక్షణ, బాధ్యత మరియు విలువలను నేర్పించే మొదటి గురువు తండ్రేనని ఆయన అభివర్ణించారు. అందుకే తండ్రిని గౌరవించడం, ప్రేమించడం మరియు ఆయన చేసిన త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. మన మాతృబాష తెలుగును సమిష్టిగా పరిరక్షించుకుందామన్నారు. మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ తల్లి ప్రేమను వ్యక్తపరుస్తే, తండ్రి ప్రేమను తన కష్టాల ద్వారా చూపిస్తాడు. కుటుంబం సంతోషంగా ఉండాలని తన సుఖాలను త్యాగం చేస్తూ, పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే మహాన-ుభావుడు తండ్రి అని తెలియజేశారు. మన విజయాల వెనుక తండ్రి కష్టం, త్యాగం మరియు ఆశీర్వాదం దాగి ఉ ంటాయన్నారు. మనం ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలలు కనే మొదటి వ్యక్తి కూడా తండ్రేనన్నారు.

భాను మాగులూరి మాట్లాడుతూ ఫాదర్స్ డే కార్యక్రమం సందర్భంగా హాజరైన తల్లి తండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ.. మాతృభూమి, మాతృబాష రెండుకళ్లుగా భావించే ప్రవాస భారతీయులందరి జీవితాలలో తండ్రిది అగ్రస్థానం. నాన్న ఉన్నాడనే ధైర్యం, ఉంటారనే నమ్మకం మనల్ని నడిపిస్తుంది. నాన్న మనల్ని భుజం తట్టి గుండెకు హత్తుకుని చెప్పే అనుభవాలు జీవితకాల పాఠాలని, ఎన్నటికీ వదలని చేయి నాన్న అని తెలిపారు.

# ఛార్లెట్‌లో తానా (TANA) ఆధ్వర్యంలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఛార్లెట్ విభాగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్ 21వ తేదీన నిర్వహించిన ఫాదర్స్ డే హైకింగ్ ఈవెంట్ అత్యంత వైభవంగా, విజయవంతంగా జరిగింది. మూడు తరాలకు చెందిన సుమారు 60 మంది ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, అందమైన ప్రకృతి దృశ్యాల మధ్య సాగిన ఈ హైకింగ్‌లో ప్రతి ఒక్కరూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. హైకింగ్ అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారం, కేక్ కటింగ్, ఆహూతుల స్నేహపూర్వక సంభాషణలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మరపురాని వేడుకగా ఈ కార్యక్రమం నిలిచిందని ఇందులో పాల్గొన్నవారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛార్లెట్ లోని తానా నాయకులు మాట్లాడుతూ, కమ్యూనిటీకోసం తానా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, అందులో భాగంగా ఈ ఈవెంట్‌ను నిర్వహించామని చెప్పారు. మన జీవితానికి మార్గదర్శి నాన్న అని, ఈరోజు నిర్వహించిన ఈ ఫాదర్స్ డే వేడుకలకు ఇంత మంచి స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగువారి మధ్య ఐక్యతను ప్రతిబింబించేలా తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కూడా చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చినవారు ఒకరినొకరు పరిచయం చేసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభించిందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, స్వచ్ఛంద సేవకులకు తానా ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు నాని వడ్లమూడి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, మాధురి ఏలూరి , నాగ పంచుమర్తి, పట్టాభి కంఠమనేని మరియు అన్నే రమణ తదితరులు కృషి చేశారు.

# తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో ఉల్లాసంగా 'అచ్చ తెలుగు తిట్లు'




తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో 'అచ్చ తెలుగు తిట్లు' అనే అంశంపై జరిగిన 93వ అంతర్జాల సమావేశం చాలా ఉల్లాసంగా జరిగింది. ఆరు సంవత్సరాలకు పైగా 'నెలనెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతి నెలా ఆఖరి ఆదివారం సాహిత్య వేదిక అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసినదే. ఇందులో భాగంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ "తెలుగు భాషలో అనాదిగా తిట్లు ఒక భాగంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, స్నేహితుల మధ్య వాడే కొన్ని పదాలు బయటివారికి కఠినంగా అనిపించినా, అవి అక్కడ వారి ఆప్యాయత లేదా సంబంధాలకు సంకేతాలుగా ఉంటాయి. కన్యాశుల్కం వంటి నాటకాల్లో, పాత సినిమాల్లో వాడిన సరదా తిట్లు సునిశితమైన హాస్యాన్ని పంచాయి. వీధి భాష, గ్రామీణ సంభాషణల్లో తిట్లు అలవోకగా చాలా సహజంగా జాలువారతాయి. అవి మోతాదు మించితే బూతులుగా పరిణమిస్తాయి. ప్రస్తుతం రాజకీయాల్లో కొంతమంది రాజకీయ నాయకులు ఒకరిని మించి ఒకరు బూతులు తిట్టుకోవడంతో సమాజంలో జుగుప్సాకర వాతావరణాన్ని సృష్టిస్తోంది. కాబట్టి వాడే భాష పట్ల జాగ్రత్త అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు.

# మహిళల్లో క్రీడా ప్రతిభను వెలికితీసిన తానా (TANA) మిడ్ అట్లాంటిక్ త్రోబాల్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం అటు సేవా కార్యక్రమాలతోపాటు ఆటల పోటీలను కూడా నిర్వహిస్తూ వస్తోంది. ఇందులో భాగంగా పెన్సిల్వేనియాలోని ఓక్స్ నగరంలోని లోయర్ పెర్కియోమెన్ వ్యాలీ పార్క్‌లో 2026 జూన్ 13న తానా మిడ్ అట్లాంటిక్ విభాగం నిర్వహించిన మహిళల త్రోబాల్ టోర్నమెంట్ 2026 విజయవంతంగా జరిగింది. ఎంతోమంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి పోటీల్లో పాల్గొంటున్న టీములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని ఉత్సాహపరిచారు. ఈ టోర్నమెంట్‌ను తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు ప్రారంభించి, విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ టీములకు అభినందనలు తెలియజేశారు.




ఈ టోర్నమెంట్‌లో 60 మందికి పైగా మహిళా క్రీడాకారిణులు పాల్గొనడంతో పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా మరియు హోరాహోరీగా సాగాయి. లీగ్ మ్యాచ్‌లు, సెమీఫైనల్స్, మరియు ఫైనల్స్‌తో కూడిన ఈ టోర్నమెంట్‌లో అన్ని టీములు అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని, ప్రతిభను కనబరిచాయి. మ్యాచ్‌లను నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ, టోర్నమెంట్ సజావుగా సాగడానికి విశేష కృషి చేసిన మ్యాచ్ రిఫరీలు దీప్తి కోక మరియు చైతన్య కట్టాలకు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రంజిత్ మామిడి, దీప్తి కోక మరియు చలం పావులూరిల అద్భుతమైన సమన్వయంతో, వారి అంకితభావం, కృషి వల్ల ఈ టోర్నమెంట్ ఘన విజయం సాధించింది. 'యూత్ వాలంటీర్ రాఫెల్ ప్రైజ' విజేతలుగా నిలిచిన యువ వాలంటీర్లు కేతన్ మామిడి మరియు కార్తికేయ రావత్‌లకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

ఈ టోర్నమెంట్ లో విజేతగా డ్రాగన్స్ టీము నిలిచింది. ఈ టీముకు చెందిన అనురాధ సౌందరరాజన్, రూబి ఈశ్వరమూర్తి, శేత్ర సంతానం, మధు మాగేష్, నందిని జనార్ధనన్, దివ్యతేజస్విని తిరుమలశెట్టి, రీష్మా దొమ్మరాజు, ధివ్య కరుప్పన్, శ్వేత శ్రీగణేష్ విశేష ప్రతిభతో విజేతగా నిలిచారు. రన్నరప్ టీమ్ గా అల్టిమేట్ వారియర్స్ నిలిచింది. ఇందులో సుధ, అభి, కల్పన, భాను, మాలతి, తంగం, హుస్సేని, రంజని ప్రతిభను చాటారు.

ఈ కార్యక్రమానికి అండగా నిలిచిన తానా మిడ్ అట్లాంటిక్ బృందానికి, ముఖ్యంగా సునీల్ కోగంటి, ప్రసాద్ క్రొత్తపల్లి, శ్రీధర్ సాదినేని, విశ్వనాథ్ కోగంటి, సురేష్ యలమంచి, ఈవెంట్ గ్రాండ్ స్పాన్సర్ గౌరి కర్రోతు మరియు ఇతర స్పాన్సర్‌లందరికీ తానా మిడ్ అట్లాంటిక్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు. విజేతలుగా నిలిచిన టీములకు తానా మిడ్ అట్లాంటిక్ ప్రతినిధులు నగదు బహుమతులు, ట్రోఫీలు మరియు పతకాలను అందజేశారు.

## తానా (TANA) మిడ్-అట్లాంటిక్ 40వ కార్యక్రమం నాన్నతో నడక... విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో మరో మధురమైన కార్యక్రమం నాన్నతో నడక. ఫాదర్స్ డేను పురస్కరించుకుని తానా మిడ్ అట్లాంటిక్ సంఘం ఈ వేడుకను జూన్ 21న, పెన్సిల్వేనియాలోని వ్యాలీ ఫోర్జ్ నేషనల్ హిస్టారికల్ పార్క్ లో నిర్వహించింది. తానా మిడ్ అట్లాంటిక్ నిర్వహించిన 40వ వేడుక ఇది. జూలై 2025 నుంచి వరుసగా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమానికి నాన్నతో నడక పేరుతో నిర్వహించిన కార్యక్రమం ప్రతి ఒక్కరికి నాన్నగారితో తాము గడిపిన మధురక్షణాలను గుర్తుకు తెచ్చేలా సాగింది.

ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటిలతో పాటు, ఈ కార్యక్రమానికి సూచనలు, మార్గదర్శకత్వం చేసిన తానా బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి మరో ముఖ్య ఆకర్షణగా ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ గారు నిలిచారు. ముఖ్య అతిథిగా విచ్చేయడంతో ఈ వేడుక మరింత ప్రత్యేకంగా, చిరస్మరణీయంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరి జీవితంలో నాన్న ఎలాంటి కీలకమైన పాత్ర పోషించే వారో ఆయన తన మాటలతో తెలియజేశారు. స్ఫూర్తిదాయకమైన ఆయన ప్రసంగం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆయన వచ్చిన తండ్రులతో, పిల్లలతో కలిసి ఫోటోలు దిగటం అందరినీ ఆకర్షించింది.

ఈ సాయంత్రాన్ని మరింత ఉత్సాహభరితంగా మారుస్తూ మిమిక్రీ రమేష్ తన పాటలు, ప్రదర్శనలతో అలరించారు. అలాగే, ఈ కార్యక్రమానికి మరింత ప్రేరణను, అర్థాన్ని చేకూర్చేలా మఖ్దూమ్ సయ్యద్, ఉమాకాంత్ గారి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు కూడా వేడుకకు ప్లస్ పాయింట్లుగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా తండ్రులు, వారి పిల్లలు ఉత్సాహంగా పాలొన్నారు.

ఈ కార్యక్రమ విజయవంతానికి ఎంతో కృషి చేసిన సురేష్ యలమంచిగారికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విలువైన సహకారాన్ని అందించిన సునీల్ కోగంటి, రంజిత్ మామిడి, శ్రీధర్ సాదినేని, దీప్తి కోక, సంతోష్ రౌతు, చలం పావులూరి, కృష్ణ నందమూరి, విశ్వనాథ్ కోగంటి, మరియు ప్రసాద్ కస్తూరికి ప్రత్యేక ధన్యవాదాలు.

ఈవెంట్ కోసం అంకితభావంతో పనిచేసిన వాలంటీర్లందరికీ 'వాలంటీర్ సర్వీస్ అవార్ సర్టిఫికేట్లు' పంపిణీ చేశారు. అలాగే, విచ్చేసిన వారందరికీ మధ్యాహ్న భోజన వసతి కల్పించి, ఈ వేడుకను అందరికీ ఒక మధురమైన అనుభూతిగా మార్చారు.







## వైభవంగా మెహర్ రమేశ్ కుమార్తె వివాహం.. హాజరైన ప్రముఖులు

సినీ దర్శకుడు మెహర్ రమేశ్ కుమార్తె మోహన వివాహం అనిరుద్ తో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు  సినీ రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మెగాస్టార్ చిరంజీవి సతీ సమేతంగా హాజరయ్యారు, సినీ ప్రముఖులు వెంకటేష్, మురళీమోహన్,ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ,అంబటి రాంబాబు,గంటా శ్రీనివాసరావు, మంత్రి నాదెండ్ల మనోహర్,పీ వి పీ, బండ్ల గణేశ్, ఏయం రత్నం, అల్లు అరవింద్, బి ఆర్ ఎస్ నాయకులు వినోద్ కుమార్, దర్శకుడు కొరటాల శివ, వి వి వినాయిక్, గుణ శేఖర్, శ్రీను వైట్ల, నృత్య దర్శకుడు ప్రభుదేవా, నిర్మాత స్వప్న దత్, సుమ మొదలగు ప్రముఖులు ఈ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## చెన్నై లవ్ స్టోరీ ఇది....

ఎస్‌కేఎన్ దర్శకుడు సాయిరాజేష్‌తో కలిసి రవి నంబూరి దర్శకత్వంలో నిర్మించిన తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది.  కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించగా అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేష్ నిర్మించిన ఈ చిత్రంపై అంచనాలు కూడా భారీగానే ఉన్నాయి. చెన్నైలో నివస్తున్న తెలుగు జంట స్టోరీ ఇది. అందుకే చెన్నై లవ్ స్టోరీ అని సినిమా టైటిల్ పెట్టాం. బేబి సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత మేకర్స్ గా మాపై అంచనాలు పెరిగాయి. అందుకే ఒక మంచి మూవీతోనే ఆడియెన్స్ ముందుకు రావాలని ఏడాది సమయం తీసుకున్నాం. నేషనల్ అవార్డ్ విన్నర్ సాయి రాజేష్ చెప్పిన ఈ కథ, కథనం బాగా నచ్చాయి. మా కాంబినేషన్ లోనే ఈ సినిమా ప్రొడ్యూస్ చేయాలని అనుకున్నాం. ప్రస్తుతం మా సినిమా తెలుగు రిలీజ్ వర్క్స్ స్పీడ్ గా జరుగుతున్నాయి. తమిళ్ రిలీజ్ అదే వారం చేయాలా, ఒకట్రెండు వారాలు ఆగి చేయాలా అనేది ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎందుకంటే తమిళంలో కొన్ని పెద్ద మూవీస్ రిలీజ్‌కు వస్తున్నాయి. మేము అనుకున్న కథకు కిరణ్ అబ్బవరం వందశాతం న్యాయం చేశారు. ఆయన ఇప్పటిదాకా బాయ్ నెక్ట్స్ డోర్ క్యారెక్టర్స్ చేశారు. మాస్ క్యారెక్టర్స్ లో నటించారు. కిరణ్ నటనలోని ఒక మెచ్యూరిటీని ఈ సినిమాలో చూస్తారు. ఈ ఏడాది అన్ని అవార్డ్స్ లో కిరణ్ నామినేషన్స్ లో ఉంటుందని మాత్రం గట్టిగా చెప్పగలను. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హీరోగా పేరు తెచ్చుకుని ప్రొడ్యూసర్ గా కొత్త వాళ్లను పరిచయం చేస్తూ అవకాశాలు ఇస్తున్నారు కిరణ్. ఆయన ఇప్పుడు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. ఈ సినిమాలో అనంత శ్రీరామ్ సింగిల్ కార్డ్ రాశారు. ప్రతి లిరిక్ అర్థమయ్యేలా పాటను ఎంజాయ్ చేయొచ్చు. కథలోని భావోద్వేగాలు తెలిసేలా మెచ్యూర్డ్ గా మ్యూజిక్ చేయడంలో తనకు తానే సాటి అని మణిశర్మ మరోసారి ప్రూవ్ చేసుకున్నారు.



## అలరించేలా శ్రీనివాస మంగాపురం'



ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో సినీ ప్రేక్షకులకు పరిచయం కాబోతున్న విషయం తెలిసిందే. ఘట్టమనేని జయకృష్ణ హీరోగా రూపొందుతున్న శ్రీనివాస మంగాపురంపై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. లెజెండరీ సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత నటుడు ఘట్టమనేని రమేష్ బాబు కుమారుడైన జయకృష్ణ హీరోగా నటిస్తున్నఈ చిత్రాన్ని విభిన్న కథలను ఎంచుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి  తెరకెక్కిస్తున్నారు. ఎన్నో అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం విడుదల తేదీని తాజాగా నిర్మాతలు ప్రకటించారు.  ఈ చిత్రం గతంలో జూలై 9న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఇతర చిత్రాలతో పోటీని నివారించేందుకు విడుదల తేదీని జూలై 30కి వాయిదా వేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, "ఈ వర్షాకాలంలో అత్యంత ఉద్వేగభరితమైన ప్రేమకథను వెండితెరపై చూసేందుకు సిద్ధమవ్వండి" అంటూ చిత్రబృందం అధికారిక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ అనౌన్స్‌మెంట్ తో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని కేవలం ప్రేమకథగానే కాకుండా, తనదైన శైలిలో యాక్షన్ మిళితం చేస్తూ రూపొందించారు. ఇప్పటికే విడుదలైన మూడు పాటలు , టీజర్‌లకు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. జయకృష్ణ ఘట్టమనేని మాట్లాడుతూ "తాతయ్య కృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. తాతయ్య నాకు దేవుడితో సమానం. ఆయనపై నాకు ఉన్న అభిమానాన్ని మాటల్లో చెప్పలేను. ఆయన ఎక్కడ ఉన్నా తన ఆశీస్సులు నాతో ఉంటాయని నమ్ముతున్నాను. 'శ్రీనివాస మంగాపురం' నా తొలి చిత్రం. అజయ్ భూపతి గారు ఈ కథ చెప్పినప్పుడు ఇందులో ఉన్న ఎమోషన్స్, నా పాత్రలోని డెప్త్ నన్ను చాలా ఆకట్టుకున్నాయి. ఈ క్యారెక్టర్ ద్వారా నన్ను నేను ఛాలెంజ్ చేసుకోవచ్చని, నటుడిగా నిరూపించుకునే అవకాశం దొరుకుతుందని భావించాను. దత్తు గారు మా తాతగారితో 'అగ్నిపర్వతం', బాబాయ్ మహేష్ బాబుతో 'రాజకుమారుడు' చేశారు. ఇప్పుడు నన్ను హీరోగా పరిచయం చేస్తున్నారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను.


Skyline
BUILDING PERMISSION NO. IIC/0582/2022
RERA NO. PO2400005946
www.rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Ascending Above The Rest
6,250 - 11,999
Sq. Ft.
₹8.5 CR*
Onwards
T&C APPLY*
1 Sky Villa Per Floor
59 Floors
13 Ft. Ceiling Height
Scan for Website
Enquire For More:
+91 9115 8888 33
Financial District, Hyderabad
A rare blend of calm surroundings and city convenience


ETERNIA
CANDEUR
Build with Honesty
Building Permit No. 001399/HMDA/00375/SWBP/MDL1/2025
TG RERA Registration No: P02200010709
rera.telangana.gov.in
NOT JUST ANOTHER ADDRESS
A NEW BENCHMARK
Live above everything else
Bachupally
7.5
Acres
2, 2.5 & 3
BHK Homes
2 Clubhouses
68,000+ Sft.
₹1.2Cr*
Onwards
PAY 50% + PAY 50%
T&C APPLY*
81959 95999
candeureternia.in